# కన్యాశ్రమం

నేనెంత వేదనపొందానో, ఎంత దుఃఖించానో ఆ పరమాత్మునికెఱుక. జానకి! చిన్నతనం నుంచి నాదే అనుకున్న జానకి! నన్ను చేసుకొనే తాహతులేక ఏ ముసలిముండాకొడుకునో చేసుకొని అఘోరిస్తుంటే నేను పోలీసు సూపరెండెంటు కొమార్తెను చేసుకొని సుఖపడమా. ఆ మాటతలుచుకుంటే కాళ్ల క్రింద కంప పెట్టినట్లయింది. గుండెల్లో మంట పెట్టినట్లయింది. ఎంతసేపో కుమిలి కుమిలి ఏడ్చా. ఏమిటి కర్తవ్యమని ఆరోజల్లా కాలేజీకి పోకుండా కూర్చొని ఆలోచించా. సమయానికి డబ్బుకూడా చేతికందింది. ఎందుకైనా మంచిదని ఆ డబ్బు తీసుకున్నా. ఏమయినా సరే మానాన్న నన్ను ఏమిచేసినాసరే తక్షణం బయలుదేరివెళ్లి ఆ సుముహూర్త వేళకు నేనే జానకిని పెండ్లాడుదామనే వెఱ్ఱి నిశ్చయానికి వచ్చా. పెండ్లి ఎక్కడో తెలియదు. ఎప్పుడో తెలియదు. తక్షణమే స్టేషనుకు వచ్చి బాపట్లకు టిక్కట్టు కొనుక్కొని మెయిలెక్కి కూర్చున్నా. మెయిల్ శరవేగంతో బయలుదేరి పోతున్నది. ఎన్నో స్టేషన్లు వస్తున్నాయి పోతున్నాయి. రాత్రి భోజనంవేళయింది. అన్నం నీళ్లు ఆగమనికేలేదు. బెజవాడలో ఓఅరగంట రెస్టుతీసుకుని మెయిల్ మళ్లీ పరుగు సాగించింది. తెనాలి వచ్చింది. ఎవరో ఒకాయన నా పెట్టెలో ఎక్కాడు. కొంతసేపయిన తరువాత ఆయన "అబ్బాయి యెక్కడికెళ్ళుతున్నా"వన్నాడు. బాపట్లండీ అన్నా. బాపట్లలో ఎవరింటికన్నాడు. గోపాలకృష్ణమూర్తిగారి యింటికన్నాను. ఆయనిప్పుడు లేరుగా అన్నాడు. లేరు అన్నాను. రాత్రి వాళ్ళమ్మాయి పెళ్లయిందిగా, పెళ్లయినతరువాత ఇప్పుడు వెళ్ళుతున్నావేమిటి, పెళ్లికేనా అన్నాడు. నేను నిలువున నీరైపోయినా. కాసేపుదాకా నోట మాట రాలా. కాసేపు ఆగి మీకు సరిగా తెలుసునా అండీ పెళ్ళయినమాట నిజమేనా అన్నా. 'అయ్యో తెలియకేమయ్యా! వట్టి పీనాశి ముండాకొడుకు. ఉండటానికి బోలెడున్నది కాని కడుపునిండా అన్నము, ఒంటినిండా బట్ట యెఱుగడు. ఇటువంటివాడిని చేసుకోడానికి ఆఅమ్మాయి ఎట్లా ఒప్పుకున్నదో అని ఊరందఱు ఒక్కటే ఆశ్చర్య పోతున్నారు. అయినా ఏమిజేస్తుంది. తండ్రిపోయినాడు. ఇంచిమంచి చూచే దిక్కులేదు. పెళ్లయ్యే దారి లేదు. మేనత్తకొడుక్కు చేసుకోమన్నారట ఏమి చేస్తుంది. ఈ బ్రహ్మానందం పాలపడ్డది. పదేళ్ళయింది ఈయన పెళ్లాం బోయి. వంటచేసిపెట్టే ముసలమ్మ చచ్చిపోతే కాచిపోసే దిక్కులేక ఈ పెళ్ళికి తలపడ్డాడుట. అన్నాడాయన. అప్పటి నాస్థితి చెప్పలేను. ఆ ఒక్కొక్కమాట వింటూ ఉంటే ఎవరో ఖూనీచేయడానికి బల్లెంతో పొడుస్తున్నారా అనిపించింది. ఇంతకు జానకి దురదృష్టవంతురాలు. అటు తండ్రిని ఒప్పించి పెండ్లాడలేకపోయినాను. ఇటు దొంగచాటుగా పెండ్లాడవలెనని సాహసించీ కృతార్థుడను కాలేకపోయినాను. ఇక అక్కడదాకా పోవడమెందుకు. త్రోవలో ఏ స్టేషనులోనైనా రైలుదిగి వెనక్కు వెళ్లి పోదామనుకున్నాను. కాని చిన్నస్టేషన్లలో మెయిలు ఆగదుగనుక విధి లేక బాపట్లపోకతప్పలేదు. స్టేషనులో రైలు దిగానన్నమాటే గాని ఊళ్ళోకి పోవడానికి బుద్ధిపుట్టలేదు. కనుక మద్రాసునుండి కలకత్తా మెయిలు వచ్చేవఱకు స్టేషనులోనే ఉండి తిరిగి వైజాగ్ వచ్చేశా అన్నాడు, రమణారావు పుట్టెడు దుఃఖంతో కళ్ళు తుడుచుకుంటూ-రాజుకు గూడా కళ్ళ నీళ్లు వచ్చాయి, ఆ గాథ వింటే.

సరే ఏమి చేద్దాము, నీ ప్రయత్నం నీవు చేశావు. దైవం అనుకూలించకపోతే ఏమి చేస్తావు. అయితే ఆ డి. యస్. పి సంబంధం ఏమయింది.! ఈ మాలతి వాళ్లమ్మాయా ఏమిటన్నాడు రాజు.

ఛీ నీవింత తెలివితక్కువ వాడ వనుకోలేదు రాజూ అన్నాడు రమణారావు.

'నాకేదో అయోమయంగా ఉన్నదిరా బాబూ నీగాథ' అన్నాడు రాజు.

'వైజాగ్ వచ్చానే కాని కాలేజీకి పోవడానికి బుద్ధి పుట్టలేదు. కాఫీ నీళ్ళయినా త్రాగాలనిపించలేదు. జానకికి చేసిన అపచారానికి. పరిహారంగా ఏమిచేయను?అని ఆలోచిస్తూ రూములో పడుకున్నా. మనస్సు పరిపరివిధాల పోయింది. ప్రాణత్యాగం చేయవలెనని గూడా బుద్ధిపుట్టింది. ఛీ ఇది గాదు మార్గమనుకొని సాయంత్రానికి ఒక నిశ్చయానికి వచ్చి నా క్లాస్‌మేటూ, స్నేహితుడూ అయిన సూర్యారావు యింటికెళ్లా. సూర్యారావు చాలా మంచివాడు. అతనికి తెలివితేటలున్నంతగా సిరిసంపదలు లేవు. మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. అతని చెల్లెలు మాలతి. స్కాలరుషిప్పులతోనే బియ్యేదాకా చదివి ఫస్టున ప్యాసైంది. ఆమెకు పెండ్లి చేసే శక్తిలేక తలిదండ్రులు అల్లాడిపోతున్నారు. వాళ్ళ యింటికి వెళ్ళి సూర్యం మీ చెల్లెలిని పెండ్లాడవలెనని ఉన్నది. ఆవలెల్లుండి పెండ్లి. తంతేమీ లేదు రిజిష్టరు మ్యారేజీ జరగాలె. మీ తలిదండ్రులకు మీ చెల్లెలికి సమ్మతమేమో కనుక్కొని వచ్చి చెప్పు అని చెప్పి నా రూముకు వచ్చేశా. చదువుండి, చక్కదనముండి, సంప్రదాయముండి యోగ్యత ఉండి యీ వరకట్న దురాచారానికి బలైపోతున్న ఒక్క అభాగ్యకన్నెనైనా ఉద్ధరించి నా జీవితాన్ని సార్థకం చేసుకోవాలెననే పట్టుదలతో ఇట్లా చేయడానికి సాహసించా. మరునా ఉదయమే వచ్చి సూర్యారావు మా వాళ్ళు అంగీకరించారోయి అని చెప్పాడు. అనుకున్న ప్రకారం రిజిస్ట్రారువారి సమక్షంలో ఉభయపక్షాల సాక్షుల చేవ్రాలుతో మా వివాహం జరిగిపోయింది. వివాహం కాగానే, నా వివాహం జరిగిపోయింది. మీ పెండ్లి ప్రయత్నాలు విరమించుకోండని మా నాన్నకు, డి. యస్. పి గారికి చెరో తంతి కొట్టాను. జానకికి గల్గిన ఆశాభంగానికి ఈ విధంగా పరిహారం చెల్లించి, ఒకవిధంగా తృప్తి పొందానే కాని ఆ ఆఘాతం అప్పటికి ఇప్పటికి మానని గాయంగానే ఉండి హృదయవేదన కలిగిస్తూనే ఉన్నదన్నాడు రమణారావు.

'మఱి మీ నాన్నగారికి నీ పెండ్లివార్త చాలా ఆగ్రహాన్ని, అవమానాన్ని కలిగించి ఉండాలనే. దానికెట్లా తట్టుకున్నావు' అన్నాడు రాజు.

ఆఁ! చాలా ఆగ్రహమే కలిగించింది. ఇక నీ ముఖం చూడననీ, నా ఆస్తిలో ఒక్క పూరి పుడక నీకు చెందనీయననీ, చాలా కటువుగా నానా తిట్లూ తిట్టుతూ ఉత్తరం వ్రాశాడు. కాని యీ పరిస్థితి అనుకున్నదే గనుక ఏమీ అనుకోలేదు. కాని ఒక్కదానికి విచారించా. మా అమ్మ అమాయకురాలు. మహాసాధ్వి. నా పెండ్లి మాట విని మా నాన్న చేసిన ధూముధాములకు మా అమ్మ ఎంత బాధపడి ఎంత క్షోభిల్లిపోయిందో అని చాలా బాధపడ్డాను. ఏమయినా ఎంత కష్టమైనా జానకికి గల్గిన హృదయక్షోభకంటె, దుఃఖంకంటె ఎక్కువై ఉండదుగా అని ఊరడిల్లానన్నాడు రమణారావు.

నిజమే. ఇక మీ నాన్నగారు డబ్బు పంపి ఉండరుగదా, పాపముపైనలియగెట్లాలా గేశా

---

బైరాగి: (మనిషి పుర్రె పట్టుకొని సింహళము నుండి రావణాసురుని పుర్రె తీసుకొచ్చితినని రోడ్డుమీద పోయేవారికి చూపించుచుండెను.)

కొంటెకుర్రవాడు: రావణాసురుని బుర్ర చాలా పెద్దది అంటారే ఇదేం ఇంత చిన్నదిగా ఉంది.

బైరాగి: ఇది రావణాసురుని చిన్నతనములోనిది.

—గణేశ్ (జయపురం)

పురా! ఇంతకటకట వస్తే నాకైనా ఉత్తరం వ్రాశావు గాదేమన్నారు రాజు.

ఆ సప్తసముద్రాల అవతలఉన్న నిన్ను గూడా ఏమి వేధించను? దానికి నీవంటి మిత్రుడొకడు తోడ్పడ్డాడు. దానికి తోడుగా మాలతి తన కాలేజీలోనే ట్యూటర్‌గా చేరి కొంత సర్దుబాటు చేసింది. అన్నాడు రమణారావు.

అయితే మీ అబ్బాయిని మీ అమ్మగారు మీ నాన్నగారు ఇంతవరకు చూడలేదన్న మాట. అయితే శ్యాం నీవు పోయి మీ తాతగారిని బామ్మగారిని చేయిపట్టుకొని లాక్కురారా అని చెప్పుతా ఉండు అన్నాడు రాజు.

నీవు చెప్పినదాక ఆగలేదు. ఆ పనీ జరిగిపోయిందన్నాడు రమణారావు కొద్దిగా నవ్వుతూ.

అదెప్పుడు? అన్నాడు రాజు ఆశ్చర్యంగా.

నా వివాహ వార్త విని మా నాన్న కోపంతో మండిపడుతూ నానా తిట్లు తిట్టుతూ ఉత్తరాలు వ్రాసినా నేనవేవీ పట్టించుకోకుండా ఎప్పటికప్పుడు మా క్షేమసమాచారాలు తెలుపుతూ విడవకుండా ఉత్తరాలు వ్రాస్తునే ఉన్నా. మనుమడు పుట్టడం వాని శైశవ క్రీడలు, వాడి రూపురేఖలు, వాడి ముద్దులు మురిపాలు తెలుపుతునే ఉన్నా. మా నాన్న కొన్నాళ్లు నా ఉత్తరాలు చూడకుండానే బల్లమీద పారేశాగుట. తరువాత తరువాత తిన్నగా చదవడం ప్రారంభించారుట. మనుమడి ముచ్చట్లు విని మురుసకోడం మొదలుపెట్టారుట. ఇంతలో పూర్తి పరివర్తనకు ఒక సంఘటన కారణమైంది. జానకి పెనిమిటి ఆమెకు కూడుగుడ్డ యివ్వకుండా అష్టకష్టాలు పెట్టి పుట్టింటికి పంపివేశాడనీ వాళ్లు ఉన్న ఊళ్ళో బ్రతకలేక హైద్రాబాదు చేరారని ఆయన చెవినిపడ్డది. ఇది ఆయన కెంతో మనస్తాపకారణమైంది. నేనెట్లాగూ కట్నం తీసుకొని పెండ్లి చేసుకోలేదు. ఇందులకు మారుగా తాను సహృదయంతో జానకినే కోడలుగా చేసుకున్నట్లయితే ఆమెకిన్ని కష్టాలు వచ్చేవికావుగా అని ఆయన మనసులో వేదన ప్రారంభమైంది. అదే కాకగా, దగగా, ఇంకా ఏవేవో బాధలుగా తయారైనాయి. మనిషి బాగా నీరసించి మంచమెక్కడం సంభవించింది. ఒకనాడు మా నాన్నకు జబ్బు ఎక్కువ కేస్తే మా నాన్నకు చెప్పకుండానే మా తమ్ముడు నాకు వైర్ ఇచ్చాడు. ఆ టెలిగ్రాం చూచుకొని నేను తక్షణం సకుటుంబంగా గుంటూరు వచ్చాను. మా నాన్న ఎదుట పడటమంటె నాగుండెలు దడదడకొట్టుకోడం మొదలుపెట్టాయి. మా నాన్నగారు ఏమైనా కోపపడినా నీవు ఓర్పు వహించాలెనని మాలతితో ముందుగానే చెప్పి ఉంచా.



(చిత్రకారుడు - జక్కంశెట్టి నరసింహారావు వడపతి మంగళం)

నాకు తెలియదండీ అన్నది. మాలతి మేము వస్తామని యిచ్చిన టెలిగ్రాం చూచుకొని మా తమ్ముడు రైలువద్దకు వచ్చాడు. అందరం రిక్షాలు చేసుకొని యింటికి వచ్చాము. మా నాన్నకు ఉపచర్యలు చేస్తూ మా అమ్మ మా నాన్న మంచమువద్దనే ఉన్నది. మా నాన్న బాగా కృషించి పాలిపోయి కళాహీనమైన ముఖంతో కళ్ళు మూసుకొని మంచంమీద పడుకొని ఉన్నారు. మా తమ్ముడు మాకంటె ముందుగా రిక్షా దిగి శ్యాంను చంకపెట్టుకొని మా నాన్న వద్దకు వెళ్ళి నాన్నా! 'అన్నయ్య వచ్చాడు. ఇదుగో అన్నయ్య కొడు'కని పిల్లవాడిని చూపించాడు. పిల్లవాడు తాతగారి మీదికి దూకపోతున్నాడు. ఇంతలో నేను మాలతి వెళ్ళి మా నాన్నగారికి నమస్కరించాము. మా నాన్న ఏమీ మాట్లాడకుండా చూచి చూడనట్టుగా ఊరుకొని మనుమణి ఆప్యాయంగా చూస్తూ ఉండిపోయినారు. పిమ్మట మా అమ్మకు గూడా నమస్కరించాము. మా అమ్మ మమ్మలను చూచి కళ్ళనీళ్లు పెట్టుకోడం మొదలుపెట్టింది. 'ఎందుకమ్మా ఏడ్వడం. నాన్నగారికి నయమవుతుంది. ఆయనకు పెద్ద జబ్బేమీ లేద'న్నాను. అదేమి చిత్రమో మేము వెళ్ళిన మరుక్షణంనుంచి మా నాన్న జబ్బు తిరుగుముఖం పట్టింది. క్రమంగా మాతో మాట్లాడటం మొదలు పెట్టాగా. పొద్దస్తమానం బాబును తన పక్కలోనే కూర్చోపెట్టుకొని వానితో కాలక్షేపం చేయడం సాగించారు.

నేనుగూడ మా నాన్నగారికి అవసరమైన మందులు యింజెక్షన్లూ క్రమంగా డాక్టరుతో చెప్పి యిప్పిస్తూ పథ్యపానాదులు జాగ్రత్తగా చూస్తూ వారివద్దనే ఉంటూవచ్చాను. మాలతి గూడా పనిపాటలలో అత్తగారికి తోడ్పడ్డంలోను, మామగారికి కావలసిన ఉపచారాలు చేయడంలోను శ్రద్ధాభక్తులతో మెలగి అత్తమామల మనస్సు చూరగొన్నది. వారం రోజులున్నాము. మా యిద్దరికి సెలవు

# యువతీ-యువకులు కావలెను

"జిస్ దేశ్ కీ ధర్తి సోనా హై" అనే ఒక భారతచిత్రము గొప్ప డైరెక్టర్ చే డైరెక్టు చేయబడుచున్నది. ఇందు ముఖ్య పాత్రలకు, చిల్లర పాత్రలకు క్రొత్త నటీనటులను ప్రవేశపెట్టుచున్నారు. ఇంటర్వ్యూలు బొంబాయి, ఢిల్లి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, బెంగుళూరు, కాలికట్ మరియు యితర 25 ప్రధాన నగరములలోను జరుగును. సెలెక్టు అయినవారు రెండు యేండ్లు కాంట్రాక్టు వ్రాసి యివ్వవలెను. నేరుగా రానక్కరలేదు. వివరములకు వ్రాయండి:

**SCREEN ART PRODUCTIONS,**
Film Producers, AMRITSAR-42.





## సుఖ జీవిత సేవ

భారతి "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

**"మేల్ మాయిల్ మందు"**

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ మూలికా లేహ్యము.

**డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు**
5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.



# ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన
**దేవి పిల్సు వాడండి.**







**SEENU & CO.**, 28, THANDAVARAYA GRAMANI STREET, MADRAS 21. GRAMS. "ORCAS" (ESTD. 1946) PHONE. 55357
(GOVT. PERMITTED UNDER G O MS NO 1121. HEALTH)



# ఆల్ కీస్

కడుపులో కలిగే వాయువులను, అజీర్ణమును, కడుపు నొప్పులను శీఘ్రముగా నివారింపజేయుటకు ఆల్ కీస్

15 నయా పైసలు మాత్రమే



**GENERAL PHARMACEUTICALS PRIVATE LIMITED**
**Liberty Building, New Marine Lines, Bombay 1.**
ASP/GP 3.


# కన్యాశ్రమం

లైపోయినాయి. జబ్బు కొంచెం ఉపశమించి మా నాన్న మంచంమీద లేచి కూర్చోడం మొదలుపెట్టారు. మేము వెళ్లుతామంటే ఆయన ఎంతో బాధపడ్డారు. ముఖ్యంగా మనుమణ్ణి వదలలేక ఆయన ఒకటే కళ్ళ నీళ్లు కార్చుకోడం చూస్తే జాలి వేసింది. మేము వచ్చేటప్పుడు కోడలికి చీరె రవికలు, మనుమడికి పట్టుచొక్కాలు యిచ్చి, పిల్లవాడికి మురుగులు, ఉంగరము, మొలత్రాడు చేయించమని ఆరు నవర్సుల బంగారం చేతిలో పెట్టి రైలుచార్జీలకు వేరే యాభై రూపాయలిచ్చి పంపలేక పంపలేక పంపించారు. నిజంగా మా నాన్నలో యింత దయ యింత ప్రేమ ఉన్నదని నేను కలలోనైనా ఊహించలేదన్నాడు రమణారావు.

'తలిదండ్రులకు కాకపోతే ఎవరి కుంటుందిరా ప్రేమ! అది అవిచ్ఛిన్నమైన అమృతధార. అది ఒకప్పుడు సన్నగిలినట్టు యింకిపోయినట్టు అనిపిస్తుందేగాని అది అంతర్వాహినిగా అవుతుందేగాని నశించదు. వారి ప్రేమే లేకపోతే మనంమనగలమా' అన్నాడు రాజు.

నిజమేరా. అప్పటినుండి మా రాకపోకలు యధాప్రకారంగా నడుస్తున్నాయి. మొన్న మా శ్యాం పుట్టినరోజుకు మా అమ్మా నాన్నా వచ్చి పదిరోజు లుండిపోయినారు. 'ఇక్కడ ఉండిపొండని నేను, మాలతి బలవంతం చేశాం గాని అవసరమైనపనులున్నవని వెళ్లారు' అన్నాడు రమణారావు. 'అదృష్టవంతుడివిరా రమణా! ఇష్టమైన పెండ్లి చేసుకున్నావు. నాన్నగారి అనుగ్రహము సంపాదించావ'న్నాడు రాజు.

'అంతా భగవంతుని దయ' అన్నాడు రమణారావు.

'అన్నీ బాగానే ఉన్నాయి. పాపం జానకి పనే అన్యాయమైపోయింది' అన్నాడు రాజు.

"అవును. ఇంతటి సంతోషంలోను నా హృదయాన్ని కాల్చివేస్తున్నదదే" అన్నాడు రమణారావు బాధతో.

"మరి నీవిక్కడెందుకున్నావు. జానకి సహాయార్థమేనా?"

"అంతే లేకపోతే నాకీ ఊళ్లో పనేమున్నది? జానకి కాపురం మూన్నాళ్ళ ముచ్చటైంది. ఎవరో స్నేహితురాలి సహాయంతో హైద్రాబాదులో ఒక శెట్టిగారి పిల్లలకు ట్యూషన్ చెప్పితే వాళ్లు నెలకు నూరురూపాయలిచ్చి ఉండటానికి ఇల్లిచ్చి ఎన్నో విధాల కనిపెట్టి ఉండేవాళ్లట. అట్లాగైనా జీవించకుండా ఆయన, వెనుక ఉన్న శూలవ్యాధి ఏదో అకస్మాత్తుగా పైకి వచ్చి గంటలమీద

(53-వ పేజీ చూడండి)

# కన్యాశ్రమం

(12-వ పేజీ తరువాయి)

ప్రాణం తీసేసింది. ఈ సంగతి తంతిద్వారా ఆమెకు తెలియజేస్తే ఆమె తల్లి వచ్చారుట. ఏడుస్తున్నది. శవంమాత్రమే కళ్ళపడ్డది. ఈ విషయం నాకు ఆమె భర్త పోయిన మూడు వారాలకుగాని తెలియలేదు. ఆ వార్త విన్న తర్వాత నేను జానకిని చూడకుండా ఉండలేక పోయినాను. జానకి నేనుగూడా వస్తానన్నది. సరే ఆ రాత్రే బయలుదేరి వచ్చాం.

ఏమి చెప్పనా దృశ్యం: ఒంటిమీద చిన్నమెత్తు బంగారం లేదు. దుబ్బులాగా రేగి ఉన్న తల ముడి గుడ్డ, కన్నీళ్ళ చారికల కట్టిన ముఖము మూర్తీభవించిన శోకదేవత లాగా ఉన్నది. ఆమెను చూడటంతో నే పటరాని దుఃఖంవచ్చి నిలుచున్నచోటనే కూలబడిపోయినాను. ఏమిటి నాయనా! మగబిడ్డవు నీవే యింత బెంబేలుపడి యేడిస్తే జానకికి దిక్కెవ్వరు? విధిలో ఎట్లాఉన్నదో అట్లా జరిగింది. నీవేమి చేస్తావు. ఏడవవదని గూ అత్తయ్య - అంటె జానకి తల్లి - ఓదార్చింది. రెండురోజులైన తరుబాత వస్తానని చెప్తే 'బావా! నా కర్తవ్యమేమిటో చెప్పకుండ వెళ్లుతావా?' అని కళ్ళనీళ్ళు పెట్టుకున్నది. 'జానకీ! అయినదేమో అయింది. విచారించి లాభంలేదు. నీ అభిప్రాయమేమిటో చెప్తే ఆలోచిద్దాము' మన్నాను.

'స్థిరచరాస్తి ఏమైతేనేమి ఇంచు మించు మూడులక్షలకు పైగా ఉన్నదని అంటున్నారు. ఆయన ఇంత సొమ్ము గడించారే గాని తాను తినలేదు, ఒకరికి పెట్టలేదు. చీమ కూడబెట్టినట్టు కూడబెట్టి కావలివానివలె కావలిగాచి వెళ్ళిపోయినారు. ఇది నేనిప్పుడేమి చేయను' అన్నది'. నీ వేది చేయదలుచుకుంటే అదే చేయవచ్చును, అన్నా నేను.

జానకి కళ్ళనిండా నీళ్లు తెచ్చుకుని! బావా నా పెళ్ళిసంగతి చూచావుగాదా. కట్నమిచ్చుకోనే శక్తిలేక ముసలివాడిని కట్టుకొని యీ గతికి వచ్చాను. మధ్యకుటుంబాలలో పుట్టిన కన్నెలకు వరకట్నాలు పిశాచి పీడగా బాధిస్తున్నాయి. అనేక మంది కన్నెలు దీనికి బలైపోతున్నారు. లేదా అవివాహితలుగా ఉండిపోతున్నారు. ఈ రెండు స్త్రీలకు దుర్భరకష్టాలే, అన్నది జానకి.

'అవును ఇది దుర్భరకష్టంగానే ఉన్నది. దీనికి నివారణమార్గమే కనిపించడంలేదు' అన్నాను నేను.

'నివారణమార్గం నాకొకటి కనిపిస్తున్నది. ఈ ద్రవ్యంతో ఒక కన్యాశ్రమం పెట్టి వరకట్నమిచ్చుకోలేని మధ్య కుటుంబాలలోని కన్నెలకు వరకట్నినిషేధ దీక్షితులైన వరుల నిచ్చి వివాహాలు చేయిద్దామని నా అభిప్రాయం' అన్నది జానకి.

"నీ ఆశయం చాలా బాగా ఉన్నది. కాని మనం ఆశ్రమం పెట్టినంతమాత్రాన్న తల్లిదండ్రుల చాటున ఉండే ప్రాయంపుకన్నెలు వచ్చి మన ఆశ్రమంలో చేరుతారా? వాళ్ళ వాళ్లు అట్లా పంపడానికి ఒప్పుకుంటారా! అయినా పెళ్లంటూ ఇక్కడ పూరికే వచ్చి కూర్చుంటే వాళ్ళకేమితోస్తుంది.

"వాళ్లు ఊరికేఉండకుండా మేష్టర్లను పెట్టి వాళ్ళ కిష్టమైన చదువో, సంగీతమో చెప్పించి ప్రైవేటు పరీక్షలకు పంపవచ్చును. వారికి తగిన సంబంధాలు వచ్చినప్పుడు వివాహాలు చేయవచ్చును. ఈ ఆస్తి ఎవరి స్వార్జితమో వారిపేర ఈ కన్యాశ్రమం పెట్టవచ్చును."

జానకి ఉదారాశయాలకు సత్సంకల్పానికి నేను ముగ్ధనైపోయినాను. జానకీ! నీ తలంపు చాలా ఉత్తమంగా ఉన్నది. ఇది కన్నెలకు మహోపకారంగా ఉంటుంది. నీకు సత్కాలక్షేపంగాను మనశ్శాంతికరంగాను ఉంటుంది అన్నాను నేను.

అయితే బావా నాదొక్క ప్రార్థన.

ఏమిటమ్మా?

'ఇదొక మహాప్రయత్నం. నేనుపడిన కష్టాన్నిబట్టి కన్నెలకిట్టి సహాయంచేస్తే బాగా ఉంటుందనుకుంటున్నానే గాని దీనిని నిర్వహించడం సామాన్యమైన పనిగాదు. నీవు మా చెల్లెలు సంపూర్ణంగా సహకరించాలె' అన్నది జానకి. వెంటనే మాలతి అందుకొని 'అక్కా! ఈ మహత్కార్యంలో నీవేమి చేయమంటే అది చేయడానికి నేను సిద్ధము' అన్నది. 'మీరు భగినులు ఇంత గొప్ప పని చేస్తూఉంటే నేనేనా వెనుదీసేది. నేను మీతోబాటు సేవకు సిద్ధమే' అన్నాను. జానకి చాలా సంతోషించి 'అయితే మీరిక్కడ ఉండిపోండి' అన్నది.

'నిజంగా జానకికి ఎంతమంచి ఊహ తట్టిందిరా. డబ్బు వేలాది మందికి ఉంటుంది. దాని వినియోగం వేయింటికొక్కరికైనా తెలియదు' అన్నాడు రాజు. మూడు నెలల్లో బ్రహ్మానంద కన్యాశ్రమం వెలిసింది. రాజా నిజంగా మనము ఒక సత్కార్యానికి పూనుకోవాలేగాని భగవంతుడు వేయిచేతులతో చేయూతనిచ్చి వేయికండ్లతో కాపాడి వేయి విధాల వృద్ధిలోకి తెస్తాడు. కన్నెలను చేర్చడం కష్టమనుకున్నాం. బిలబిలలాడుతు అనేకమంది కన్నెలు వచ్చి ఆశ్రమంలో చేరారు. వీరిని పెండ్లాడేందుకు వరులు ముందుకు వస్తారా అనుకున్నాము. ఎందరో యువకులు పెండ్లాడడానికి వస్తున్నారు. యువకులలో త్యాగశీలత లోపించలేదు. ఉత్సాహం కొఱవడలేదు. సాంఘిక దురాచార నిర్మూలనాసక్తి లేకపోలేదు. వరకట్నాలు స్వీకరించడంలోని నైచ్యాన్ని గుర్తించకపోలేదు. పరిసరముల ప్రభావం, తలిదండ్రుల ఒత్తిడి, స్వాతంత్ర్యవిహీనత, కట్నం కానికలపైగల చిన్నతనపు సరదా, ఎంత ఎక్కువ కట్నం పుచ్చుకుంటె అంత గొప్పవాళ్ళమను భ్రాంతి వాళ్ళను తప్పుదారి పట్టిస్తున్నది. అయినప్పటికి ఎంతమందో యువకులు కన్యాశ్రమం కన్నెలను పెండ్లాడటానికి ఉత్సాహంతో వస్తున్నారు. ఎంతమందో కన్నెల తండ్రులు 'మా అమ్మాయిలను మీ ఆశ్రమానికి పంపుతాం. పెండ్లి చెయ్యండి లేదా వరులను కుదిర్చి మాకు పంపండి. యథాశక్తిగా సాలంకృత కన్యాదానంచేసి కృతార్థుల మౌతా'మని వ్రాస్తున్నారు. ఈ కన్యాశ్రమంవల్ల ,చదువు చక్కదనం, సౌశీల్యము, అభిజాత్యముగల పేదకన్నెలు ఏ కొందరైనా తగిన భర్తలను బడసి సుఖింపగలిగితే తన జన్మ సార్థకమైనట్లే అనుకుంటున్నది జానకి. నిజంగా ఆమె జన్మ సార్థకమవుతున్నది. ఆ పిల్లలెంత మంచి వాళ్లు! చక్కగా చెప్పినట్టు నడుచుకుంటున్నారు. చదువుకుంటున్నారు. వాళ్ళను చూస్తే ముచ్చట వేస్తూంటుంది. జానకిని అమ్మ అంటారు. మాలతిని పిన్ని అంటారు. నన్ను బాబాయి అంటారు. మాదో విచిత్రకుటుంబం' అన్నాడు రమణారావు.

మీ కుటుంబం గాథ వింటూ ఉంటె నిజంగా విచిత్రంగానే ఉన్నది. మీరేదో దేవతామనుష్యుల్లాగున్నారు. అయితే యిప్పటి

---

గురువు: అమ్మాయి శకుంతలా! నీ వద్ద దేవుడు ప్రత్యక్షమై నీకేమి వరము కావాలి అని అడిగితే నీ వేమి కోరుకుంటావు.

శకుంతల: నాకు ఎక్కువ డబ్బు వచ్చేటట్లు వరము అడుగుతాను.

గురువు: ఛీ! నేనైతే ఎక్కువ విద్య కావాలి అని అడిగేవాడిని.

శకుంతల: సార్! ఎవరెవరికి ఏది శూన్యమో అది కోరుకుంటారు.

-పి. రాజగోపాల్ రావు (అనంతపూర్)

---

ఎన్ని కన్యాదానాలు చేశావన్నాడు రాజు నవ్వుతూ.

ఇప్పటికి ఇరవై సాలు గైనాయి. ఇంకొక్కటి జరిగితే మా కల్యాణ మండపానికి రజతోత్సవమే చేయవచ్చు నన్నాడు రమణారావు ఉత్సాహంగా.

అయితే మీ కన్యాశ్రమంలో నా కొక

## కథాశేషం

కన్నె నిప్పించు. ఆ రజతోత్సవ కల్యాణ గౌరవం నాకు దక్కుతుం దన్నాడు రాజు.

నిజమా హాస్యమా! అబ్బో మీవాళ్లు ఒప్పుకుంటారూ అన్నాడు రమణ.




మీవాళ్లు ఒప్పుకున్నారూ. అన్నాడు రాజు నవ్వుతూ.

"నీకు మేనగోడ లున్నదిగా. నీవు ఫారిన్ నుంచి రాగానే ముడి పెట్టెయ్యాలని మీ అక్కయ్య బావ ఎదురు చూస్తున్నారుగా" అన్నాడు రమణ.

చూస్తున్నమాట నిజమే గాని అక్క కూతుర్ని చేసుకోవాలెవని నా కెప్పుడూ లేదు. అది తప్పనికూడా నా అభిప్రాయం కనుక నీ కిష్టమైతే మంచి కన్నెను చూడు.

'నాకిష్టం లేకపోవడ మేమిటి? మీవంటి వగులు దొరికితే మూడు ముళ్ళు వేయించడానికే గా ముడి వేసుక కూర్చున్నా' మన్నాడు రమణారావు.

'సరే! రైటు. ఇంతకు నీ చదివినచదువంతా ఏమి చేశావు? కన్యాశ్రమ నిర్వహణ మేనా వేరే వృత్తి ఉన్నదా?'

'లేకేమి. మా ఇంటి పక్క ఉన్న పర్ణకుటీర మే మా వైద్యశాల. పేదవాళ్ల డాక్టరు అని పేరు పడ్డది. వాళ్ళే వస్తూ ఉంటారు. పాపము డబ్బు యివ్వకపోతే మంచి మందు ఇవ్వమని వాళ్ళకు భయం కొన యథాశక్తిగా ఇస్తూ ఉంటారు. కుటుంబం సుఖంగానే గడచిపోతున్నది' అన్నాడు రమణ.

'సరే! నేను చెప్పిన విషయం ఆలోచించు' అన్నాడు రాజు.

'ఓ తప్పకుండా ఆలోచిస్తాం. నీవంటి సంపన్నకుటుంబీకుడు ఉన్నత విద్యావంతుడు అయిన యువకుడు కన్యాశ్రమం బాలికను వివాహ మాడతానంటే అంతకంటే సంతోషకరమైన విషయ మున్నదా' అన్నాడు రమణారావు రాజు వీపు తట్టుతూ ఉత్సాహంతో.

* * *

స్టేషనులో లైట్లన్నీ ఒక్కమాటు గుప్పున వెలిగాయి. సమీప రైలుకట్ట పరిసరంగూడా తెల్లని విద్యుత్కాంతులతో పట్టపగలులాగా అయిపోయింది. తొందరే జనతా ఎక్స్‌ప్రెస్ బాయ్‌మని బూకరించుకుంటూ స్టేషనులోకి వస్తున్నది. ఇదేమిట్రో యీ ఎనిమిదైనట్టున్నదంటూ మిత్రు లిద్దరూ చివ్వుని లేచి ఇంటి దోవ పట్టారు.

మరునాడు రాజు అభిప్రాయం జానకికి తెలియజేయబడింది. జానకి చాలా సంతోషించింది. హైమవతి చక్కని చుక్క. ఇంటరు ప్యాసైంది. మంచి యోగ్యురాలు. మంచి కుటుంబానికి చెందినది. వధూవరులు ఒకరి నొకరు చూచుకొని సమ్మతించారు. సమ్మతించినవే తడవు వివాహం ఏర్పాట్లు జరిగిపోయినాయి.

మంగళతూర్యారవములు చెలంగుచుండగా కన్యాశ్రమం కల్యాణమండపంలో హైమవతీ రాజేశ్వరుల వివాహం వైభవంగా జరిగిపోయింది. తన వివాహ సందర్భంలో కన్యాశ్రమానికి వేయినూటపదార్లు విరాళ మిచ్చాడు రాజు. ★